
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 25 నవంబర్ 2022
5
తిరుపతి



రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ రాక!

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ గౌరవ సభ్యులు చెల్లం ఆనంద ప్రకాష్ ఈనెల 25, 26 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 25న పాలకొల్లు స్వగ్రామం నుండి బయలుదేరి రాత్రి తిరుమల చేరుకుని బస చేస్తారు. తేదీ 26న ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని, స్థానిక ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో ఉదయం 11 గంటలకు రాజ్యాంగ దినోత్సవ సభలో పాల్గొంటారు. తేదీ 27న ఉదయం 9 గంటలకు తిరుపతి నుండి పాలకొల్లు తిరుగు ప్రయాణం కానున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియజేశారు.

జేడీ ఆదిత్య X హేమలత

సత్యవేడు టిడిపిలో ఆధిపత్య పోరు
వివాదానికి తెరదించిన టిడిపి అధినేత
'ఆమె'కే నియోజకవర్గ పగ్గాలు



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సత్యవేడు నియోజకవర్గంలో టిడిపిలో మూడు గ్రూపులుగా విడిపోయి అధినేత చంద్రబాబుకు తలనొప్పిగా మారింది. టిడిపికి మొదటినుంచి సత్యవేడు నియోజకవర్గం కంచుకోట. నియోజకవర్గం ఏర్పడినప్పటినుంచి ఒకసారి కాంగ్రెస్, తాజాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ మాత్రం గెలుచుకున్నాయి. స్వచ్ఛందసేవా సంస్థ నడుపుతున్న హేమలతకు అప్పట్లో టిడిపి టికెట్ ఇచ్చింది. గెలుచుకుంది. అయితే ఎంఎల్ఏగా గెలిచారన్నమాటే గాని నియోజకవర్గంలో పర్యటించిన పాపాన పోలేదు. చెన్నయ్ కేంద్రంగా వ్యాపార లావాదేవీలు చూసుకునేవారన్న విమర్శలున్నాయి. టిడిపి శ్రేణుల్లో ఆ అసంతృప్తి పనిచేసి హేమలతకు టిక్కెట్ ఇవ్వరాదని, ఇస్తే తామే ఓడిస్తామని నియోజకవర్గానికి విచ్చేసిన అధినేతను నిలదీశారు. కార్యకర్తలను సంతృప్తిపరుస్తూ తలారి మనోహర్ తనయుడు తలారి ఆదిత్యకు 2014లో టికెట్ ఇచ్చారు. కొత్తగా తెరపైకి వచ్చినప్పటికీ గెలుస్తారా? లేరా అనే అనుమానాలున్నా టిడిపినే అప్పట్లోనూ 16వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. తలారి మనోహర్, తలారి ఆదిత్య తండ్రీకొడుకులు నియోజకవర్గంలో ఏ చిన్న పని వచ్చినా కార్యకర్తలకు ఇవ్వకుండా వారే బినామీలుగా చేస్తూ వచ్చారన్న విమర్శలు అప్పట్లో వెల్లువెత్తాయి. తిరుపతి కేంద్రంగా తలారి ఆదిత్య ఉండేవారు. 2019 ఎన్నికల్లో ఇదే విధంగా తలారి ఆదిత్యకు టిక్కెట్ ఇస్తే తాము పనిచేయబోమని చెప్పడంతో అభ్యర్థుల కోసం అన్వేషణ సాగింది. అంబేద్కర్ సేవా సమితి పేరుతో అప్పట్లోనే ఆ నియోజకవర్గంలో సేవలు చేస్తున్న జేడీ రాజశేఖర్‌కు ఇవ్వాలని కార్యకర్తలు కోరారు. ఇంటిలిజెన్స్ రిపోర్టు సైతం జేడీ రాజశేఖర్‌కు అనుకూలంగా రావడంతో టికెట్ ఇచ్చారు. అయితే 2019లో జగన్ ప్రభంజనం, కోనేటి ఆదిమూలం సాధారణ వ్యక్తిగా జనంలో కలిసిపోవడంతో 45వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో జేడీ రాజశేఖర్, తలారి ఆదిత్య, హేమలత ముగ్గురిలో ఎవరికి టికెట్ ఇవ్వాలనే విషయమై టిడిపి ఇటీవల కాలంలో గోప్యంగా సర్వే నిర్వహించింది. హేమలత వైపే సర్వే మొగ్గుచూపింది. దీంతో ముగ్గురి మధ్య ఉన్న ఆధిపత్యపోరును టిడిపి అధినేత చంద్రబాబునాయుడు తేల్చేశారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి పగ్గాలను హేమలతకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ 'మా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెంనాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌లకు తనపై ఉన్న నమ్మకంతో నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ ప్రజల సమస్యలపై పోరాడతాను' అని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రంలోనే నంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

నిరుద్యోగాన్ని నివారించాలి

ప్రజాశక్తి - క్యాంపస్

దేశంలో నిరుద్యోగ సమస్యను నివారించాలని, స్థూల ఆర్థిక అంశాలపై ప్రభుత్వం దష్టి కేంద్రీకరించాలని ఆర్థిక సంఘ మాజీ సభ్యుడు, విక్రమ సింహపురి మాజీ ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం రెండు రోజుల జాతీయ సదస్సును సావేరి అతిథి గహం సమావేశ మందిరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఒకవైపు పేదరికాన్ని నివారిస్తున్న మరొకవైపు నిరుద్యోగం పెరిగిపోతుందని, అలాగే జాతీయఅభివద్ధిని, తలసరి ఆదాయాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా స్థూల ఆర్థిక అంశాల పట్ల దష్టి కేంద్రీకరించి అభివద్ధికి సంబంధించిన అంశాలపై పెట్టుబడును కేంద్రీకరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. తుల ఆర్థికాంశాలైన జాతీయ ఆదాయం, తలసరి ఆదాయం నిరుద్యోగిత, పేదరికం, వ్యవస్థాపన సౌకర్యాలు వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం దష్టి సారించాలన్నారు. విద్య, వైద్యం వంటి రంగాల్లో దేశంలో అభివద్ధి గణనీయంగా పెరిగింది అన్నారు. ఉపాధి కల్పనలో మాత్రం ఇతర దేశాలతో పోలిస్తే భారత దేశంలో తక్కువ శాతంగా ఉందని అన్నారు. సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ డీన్ ఆచార్య కె. అనురాధ మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రం చదువుతున్న విద్యార్థులకు స్థూల ఆర్థిక అంశాలపై సమగ్రమైన, అవగాహన పట్టు సాధించేందుకు ఇటువంటి జాతీయ సదస్సులు ఎంతో కీలకమన్నారు. సదస్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ పి. మాధవి జాతీయ స్థాయిలోని వివిధ వస్తువుల ఆర్థిక అంశాల పట్ల విద్యార్థినులకు, పరిశోధకులకు సమగ్రమైన అవగాహన సమాచారం వ్యక్తపరిచేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యయన కేంద్రం విభాగాధిపతి డాక్టర్ పి నీరజ, రీడర్లు డాక్టర్ డి. ఉమాదేవి, డాక్టర్ ఎం. పద్మావతి, పిఆర్ఓ డాక్టర్ శ్రీరజిని, పరిశోధకులు సాత్విక, స్వాతి, వీరారెడ్డి, ప్రతాప్, బోధనేతర సిబ్బంది భువనేశ్వరిదేవి, ప్రీతి, గౌరీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.



అర్చకులు ఆదర్శంగా ఉండాలి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

సనాతన హిందూ ధర్మంలో అర్చకులకు గౌరవ స్థానం ఉందని టీటీడీ జేఈవో సదా భార్గవి చెప్పారు. అర్చకులు తమ హావ భావాలు, ఆహార్యం, వేష భాషల్లో సంప్రదాయాలు పాటిస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆమె కోరారు. శ్వేత ఆధ్వర్యంలో ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో టీటీడీ అర్చకులకు మూడు రోజుల పునశ్చరణ తరగతులు గురువారం ప్రారంభం అయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేఈవో సదా భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్చకులు అప్పుడప్పుడూ ఇలాంటి పునశ్చరణ తరగతుల్లో పాల్గొనడం ద్వారా తమకు తెలిసిన విషయాలు ఇతరులతో పంచుకోవడం, తెలియని విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. పదేళ్ల తరువాత అర్చకులకు ఇలాంటి పునశ్చరణ తరగతులు నిర్వహించడం సంతోషకరమన్నారు. టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి ప్రోత్సాహంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోని అర్చకులందరికీ విడతల వారీగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే ఆలోచన చేస్తున్నట్లు జేఈవో వివరించారు. అర్చకులు తమ శారీరక దఢత్వం, ఆరోగ్యం కోసం యోగా చేయాలని సూచించారు. భారతదేశంలో చేతులెత్తి మొక్కే వత్తి అర్చకత్వం మాత్రమేనని, వీరు అందరికీ ఆదర్శంగా ఉండాలని ఆమె కోరారు. శ్వేతలో ఇటీవల కాలంలో భిన్న రంగాల వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అర్చక శిక్షణ లాంటి కార్యక్రమాలు దేశంలో పెద్ద ఎత్తున నిర్వహించే శక్తి టీటీడీకి మాత్రమే ఉందన్నారు. ఆగమ సలహాదారులు వేదాంతం విష్ణు భట్టాచార్య, సీతారామాచార్యులు, వేద విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రాధేశ్యామ్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీటీడీ జేఈవో సదా భార్గవి

15 రోజుల్లోపు 'శాశ్వత భూహక్కు-భూరక్ష' పత్రాల పంపిణీ

తిరుపతి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో 15 రోజుల్లోపు పూర్తయ్యేలా చూడాలని రీసర్వే స్టీరింగ్ కమిటి ఛైర్మన్ అజయ్‌కల్లాం కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, డిఆర్ఓ శ్రీనివాసరావు, ఎడి సర్వే జయరాజ్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో మొదటి విడత లో 69 గ్రామాలకు సంబందించిన 6047 వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పత్రాల పంపిణీకి సిద్ధం కావాలని అన్నారు. రెండవ విడతలో జరుగుతున్న మరో 96 గ్రామాలకు సంబందించిన భూ రక్ష పత్రాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన రీ సర్వే పనులను పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. మ్యూటేషన్స్ కోసం అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా అర్థవంతంగా పరిష్కరించాలని సూచించారు.

గడువులోపే చిన్నపిల్లల ఆసుపత్రి పూర్తి చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతిలోని అలిపిరి జూపార్క్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలని టిటిడి జెఈఓ సదా భార్గవి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి పనులను గురువారం జెఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా జెఈఓ మాట్లాడుతూ మూడు వారాల ముందు పరిశీలించినప్పటికీ, ఇప్పటికీ పనుల్లో పురోగతి ఉందన్నారు. డిసెంబరు లోపు గ్రౌండ్ లెవల్ వరకు పనులు పూర్తి చేయాలన్నారు. బేస్మెంట్ కు సంబంధించి మొత్తం 226 కాలమ్స్ గాను ఇప్పటివరకు 69 కాలమ్స్ నిర్మాణం జరిగిందని చెప్పారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న విద్యుత్ లైన్లను సంబంధిత అధికారులతో చర్చించి తొలిగించాలన్నారు. కార్మికుల సంఖ్యను పెంచడం ద్వారా పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఆసుపత్రి పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జెఈఓ వెంట చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్ఇ(ఎలక్ట్రికల్స్) వెంకటేశ్వర్లు, ఈఈ కష్ణారెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మాజీ సైనికుల పిల్లలకు ప్రధానమంత్రి ఉపకారవేతనం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రధానమంత్రి ఉపకార వేతన పథకము కొరకు వత్తి విద్యా డిగ్రీ కోర్సులకు సంబంధించి అర్హత కలిగిన మాజీ సైనికుల పిల్లలు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకునటకు చివరి తేది డిసెంబర్ 31 వరకు పొడిగించినట్లు సైనిక బోర్డు, న్యూఢిల్లీవారు తెలియజేశారు. ఈ నేపథ్యంలో తిరుపతి జిల్లాలో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లో పనిచేసిన మాజీ సైనికులు, మాజీ సైనిక వితంతువులు, వారి పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సైనిక సంక్షేమాధికారి ఆర్.విజయశంకర్‌రెడ్డి తెలిపారు. ఇతర వివరాలకు సైనిక బోర్డు వెబ్‌సైట్‌లో సంప్రదించాలని కోరారు.

జనవరి నుండి సోలార్ విద్యుత్ : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



సోలార్ ప్రాజెక్ట్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేసి జనవరి మాసం నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని నగరపాలక సంస్థ కమిషనర్, స్మార్ట్ సిటీ ఎం.డి. అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఏర్పాటు చేస్తున్న గ్రౌండ్ మౌంటెడ్ సోలార్ ప్లాంట్‌ను గురువారం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు 25 కోట్ల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో 26 ఎకరాల్లో ఈ సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ పూర్తి అయితే 6 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులు డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేసి జనవరి నుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అలాగే ప్లాంట్ చుట్టూ ప్రహరీ గోడ పూర్తి చేయాలని, ప్లాంట్ మధ్యలో ఎక్కడా నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఏ ఈ కామ్ ప్రతినిధులు బాలాజీ, అనిల్, సుధీర్ తదితరులు ఉన్నారు.

తిరుమల ఘాట్‌లో కారు ప్రమాదం


తిరుపతి టౌన్ : తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో కారు ప్రమాదం గురువారం చోటు చేసుకుంది. షిఫ్ట్‌కారు ముందు టైర్ పేలిపోవడంతో పక్కనున్న రైలింగ్‌ను ఢీకొంది. సమయానికి ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. కారులో వైజాగ్‌కు చెందిన నలుగురు అయ్యప్ప భక్తులు ప్రయాణిస్తున్నారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు.



అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

అధ్యక్ష కార్యదర్శులుగా పద్మలీల, వాణీశ్రీ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ



అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) నూతన జిల్లా కమిటీ ఎన్నికయింది. అంగన్వాడి యూనియన్ తిరుపతి జిల్లా మహాసభ సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళ, బుధవారాలలో జరిగింది. తిరుపతి జిల్లా కమిటీ 16 మందితో ఎన్నికయింది. జిల్లా అధ్యక్షురాలుగా బి. పద్మలీల, ప్రధాన కార్యదర్శిగా ఎస్. వాణిశ్రీ, కోశాధికారిగా కె. రాజేశ్వరి, ఉపాధ్యక్షులుగా నాగరాజమ్మ, ఇంద్రాణి, శాంతి, సి. రేవతి, ధనమ్మ, శ్యామల, హెప్సిబ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శులుగా సౌజన్య, జయశ్రీ, స్వరూపరాణి, ఎం. హైమావతి, బి.ఎస్. ప్రభావతి, శ్యామల ఎన్నికయ్యారు. అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ లాంటి పథకాలు వర్తింపజేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు పరచాలని, కనీస వేతనం రూ.26వేలు వర్తింపజేయాలని మహాసభ తీర్మానించింది. అంగన్వాడీ సిబ్బందికి నూతన మొబైల్స్, టాబ్ లను అందించాలని, పనిభారం తగ్గించాలని, సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఈ మహాసభలో సిఐటియు నుంచి ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, కోశాధికారి జి.బాలసుబ్రహ్మణ్యం పరిశీలకులుగా హాజరయ్యారు.

ఉచిత శస్త్ర చికిత్సలకు 148 మంది ఎంపిక

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్‌లో టీటీడీ ప్రాణదాన పథకం ద్వారా నిర్వహించే ఉచిత శస్త్ర చికిత్సలకు 148 మంది పేద రోగులను ఎంపిక చేసినట్లు డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ తెలిపారు. స్థానిక కమ్యూనిటీ హాల్లో గురువారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిటిడి ప్రాణదానం పథకం ద్వారా బియ్యం కార్డు కలిగి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద రోగులను ఉచిత చికిత్సకు ఎంపిక చేస్తామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ రామ్, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ ఈఈ దేవి, డాక్టర్ రాధా రాణి తదితరులు పాల్గొన్నారు.

జానపద వెంకన్న ఆలయంలో కార్తీక దీపోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జానపద శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం వేడుకగా నిర్వహించారు. రాయలసీమ రంగస్థలి కళా సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, అర్చకులు వాసుదేవ స్వామి, ఆలయం ఇంచార్జ్ శ్రీనివాసులు, ప్రవచనకర్త గరికపాటి రమేష్ బాబు, సిరిగిరి రమేష్, విజయ్ కుమార్ రెడ్డి, వీరారెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొని స్వామి వారి చెంత దీపోత్సవాన్ని వెలిగించారు.

ఎస్వీయూలో అంతర్ కళాశాలల యువజనోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల యువజనోత్సవాలు -2022 ఈనెల 26 , 27 తేదీల్లో జరగనున్నాయని సాంస్కతిక విభాగం డైరెక్టర్ ఆచార్య బివి మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎస్వీయూ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు హాజరుకానున్నారు. 26 వ తేదీ ఉదయం వర్సిటీలోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుందని వెల్లడించారు. యువజనోత్సవాల్లో భాగంగా శాస్త్రీయ , జానపద సంగీత పోటీలు, శాస్త్రీయ, జానపద నత్యాలు , క్విజ్ , వక్తృత్వపోటీలు , లలిత కళలకు సంబంధించిన పోటీలను వర్సిటీలోని శ్రీనివాస కళాక్షేత్రం , ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియం , అన్నమయ్య భవనాల్లో నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు 27 వ తేదీ సాయంత్రం శ్రీనివాస కళాక్షేత్రంలో నిర్వహించే ముగింపు సమావేశంలో జ్ఞాపికలు అందజేయనున్నారు. ఎస్వీయూ అంతర్ కళాశాలల యువజనోత్సవాల్లో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులు డిసెంబర్లో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణభారత యువజనోత్సవాలు -2022 లో పాల్గొననున్నారని తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి -తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎం ప్రసాద్ రాజు, అపోలో చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తెలంగాణ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

మూడు మాసాలుగా అందని కూలి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్

ఉపాధి హామీ కూలీల వ్యథలు

గ్రామాల్లో నివసించే ప్రజలు ఎక్కువ శాతం మంది రైతు కూలీలుగా పని చేసుకుంటూ చాలీ చాలక వచ్చిన డబ్బులతో ఒక పూట తినితినక బతుకుతున్నారు. దీనివలన చాలావరకు గ్రామాల్లో నివసించే ప్రజలు బతుకుతెరువు నిమిత్తం తమ పుట్టి పెరిగిన గడ్డను వీడి పొట్టను చేత పట్టుకొని జిల్లాలనే కాదు, రాష్ట్రాలను దాటి ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారు. ఎలాగైనా వీరి సమస్యను పరిష్కరించాలనే కత నిశ్చయంతో వామపక్ష పార్టీలు 2009వ సంవత్సరంలో అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకున్నారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం గ్రామాల్లో నివసించే ప్రజలు బతుకుతెరువు కోసం ఏ ఇతర జిల్లాలకో, ఏ ఇతర రాష్ట్రాలకో వలసలు వెళ్లకుండా వారు నివసించే ప్రాంతంలోనే వంద రోజుల పని దినాలను ప్రభుత్వం కల్పించి గ్రామ ప్రజల వలసల బాట పట్టకుండా చేయడమే.ఉపాధి హామీ చట్టం కింద పనులు చేసే కూలీలకు సకాలంలో కూలి చెల్లించడంలో జాప్యం జరుగుతుంది. గత మూడు మాసాలుగా కూలీ చెల్లించకపోవడంతో ఉపాధి హామీ కూలీల ఆకలి కేకలు వినిపిస్తున్నాయి.



మండలంలో మొత్తం 46 పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద 7,000 మంది జాబ్ కార్డులు కలిగి ఉన్నారు. గత మూడు మాసాలకు సంబంధించి 26,405 పని దినాలు జరిగి ఉన్నాయి. వీటికి సంబంధించి ఒక్కొక్క ఉపాధి హామీ కూలీకి రూ.215లు చొప్పున రూ.55 లక్షల 75 వేలు కూలీలకు ప్రభుత్వం నుంచి అందవలసి ఉంది. ఉపాధి హామీ కూలీలకు వారానికి ఒకసారి క్రమం తప్పకుండా వారి కూలీలను వారి ఖాతాల్లో జమ చేయాలి. అటువంటి పరిస్థితి ఈ మధ్యకాలంలో కనబడటం లేదని ఉపాధి హామీ కూలీలు ఆందోళన చెందుతున్నారు. వారానికి ఒకసారి డబ్బులు పడకపోవడంతో కుటుంబ పోషణకు అప్పులు చేయడం, చిల్లర దుకాణాల్లో నిత్యవసర సరుకులు కోసం అప్పులు చేయక తప్పడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించాలని కూలీలు కోరుతున్నారు.ఈ విషయం మీద ఏ.పీ.వో కష్ణయ్యను వివరణ కోరగా గత మూడు మాసాలుగా ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం నుంచి డబ్బులు అందని విషయం వాస్తవమే. ఉపాధి హామీ కూలీల డబ్బుల గురించి పై అధికారులకు నివేదిక పంపి ఉన్నామని తెలిపారు. త్వరలోనే కూలీలకు డబ్బులను వారి ఖాతాల్లో జమ చేస్తామని ఆయన అన్నారు.

'స్వాముల' కొత్త 'పార్టీ'...!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక కేంద్రంగా కాకుండా వ్యాపార కేంద్రంలా తయారైందని 30 మంది పీఠాధిపతులు ఆరోపించారు. వీరంతా వివిధ రాష్ట్రాలకు చెందినవారు. శ్రీవారి దర్శనం కోసం తిరుమల వచ్చారు. మహాద్వారం నుంచి దర్శనానికి పంపించమని కోరారు. అయితే తమకు ఎలాంటి సమాచారం లేదని భద్రతా సిబ్బంది నిలిపేశారు. ముందుగా లేఖ ద్వారా తెలియజేశామని, అయినా ఇలా అవమానిస్తారా? అంటూ కొద్దిసేపు అక్కడే నిరసన వ్యక్తం చేశారు.

తర్వాత వీరంతా శ్రీనివాస మంగాపురంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విజయవాడకు చెందిన శ్రీయోగి పీఠం అధిపతి శ్రీయోగి అతిథేశ్వరానంద పర్వతస్వామి మాట్లాడుతూ తిరుమలలో ధనవంతులకు, రాజకీయ నేతలకు మాత్రం స్వేచ్ఛగా దర్శన భాగ్యం కలుగుతోందని, అలాగైతే అఖిల భారత హిందూ మహాసభ ద్వారా తమ భక్తులను రాజకీయాల్లోకి దించుతామని హెచ్చరించారు. తిరుమలలో మార్పులు జరగకపోతే దేశవ్యాప్తంగా ఉన్న 900 మంది పీఠాధిపతుల ఆశీర్వాదంతో త్వరలో ఏపీలో కొత్త పార్టీని స్థాపిస్తామని వెల్లడించారు. తిరుమలలో సామాన్య భక్తులు స్వేచ్ఛగా వెళ్లి స్వామిని దర్శించుకునే పరిస్థితులు లేవని, త్వరలోనే తిరుపతిలో బహిరంగ సభ పెట్టి తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెల్లడిస్తామన్నారు. తిరుమల కొండపై జరుగుతున్న అవినీతికి సంబంధించి ఇప్పుడు పీఠాధిపతులే కాకుండా కొందరు వీఐపీలు దర్శనానికి వచ్చినప్పుడు ఇక్కడి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు చేశారు.



మరమ్మతులు మూన్నాళ్ల ముచ్చటే

గుంతలతో ప్రయాణికులు ముప్పతిప్పలు

ప్రజాశక్తి - ఓజిలి

ఆర్ అండ్ బి రహదారులు ప్రయాణికులకు ప్రాణసంకటంగా మారాయి. మరమ్మతులు చేసినా గుత్తేదారుల చేతివాటంతో మూన్నాళ్ల ముచ్చటగానే రహదారులు ఉంటున్నాయి. ప్రధాన రహదారులే ఈ విధంగా ఉండడంతో ఆ రోడ్డులో ప్రయాణించాలంటే భయభ్రాంతులకు గురికాక తప్పదు. ఓజిలి మండల కేంద్రం నుంచి కురుగొండ, చిన్నమానుచేను, కొండవల్లిపాడు, పెద్దపరియ, రాచపాలెం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులు పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

పల్లెలకు పోయే ప్రధాన రహదారులు కావడంతో ఈ మార్గాల్లో వందల సంఖ్యలో వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. అంబులెన్స్‌లు సైతం ఇక్కడకు వచ్చేసరికి గుంటల భయంతో రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కాలంలో ఆర్ అండ్ బి అధికారులు కోట్ల రూపాయలతో గుత్తేదారుల ద్వారా మరమ్మతులు చేయించారు. అయితే ఈ రహదారుల మరమ్మతు ముచ్చట మూన్నాళ్లే ఉంది. మరమ్మతులు నిర్వహించి ఏడాది గడవకముందే రహదారులు యథాస్థాయికి చేరుకున్నాయి. రహదారుల మరమ్మతులో నాణ్యత లోపాలు పాటించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారులు పూర్తిగా మరమ్మతుకు గురయ్యాయి. గతంలో ఆర్ అండ్ బి అధికారులు ప్యాచ్ పనులను నిర్వహించిన చోటనే తిరిగి అదే ప్రాంతంలో పెద్దపెద్ద గుంతలుగా ఏర్పడ్డాయి. రహదారులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మరమ్మతులకు నిర్వహించిన ప్రజాధనం కోట్ల రూపాయలు నీటిపాలయ్యిందని వాహనచోదకులు మండిపడుతున్నారు. గుంతలమయం కావడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీటి నిల్వలతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన రహదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.



కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా రాకేష్ రెడ్డి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాకేష్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా మల్లికార్జున ఖర్గే బాధ్యతలు చేపట్టక దేశవ్యాప్తంగా అధ్యక్ష ఇతర పదవుల నియమకాల్లో మార్పులు చేపడుతున్నారు. ఆ కోవలోనే రాష్ట్ర పిసిసి అధ్యక్షులుగా గిడుగు రుద్రరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నగరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పోచారెడ్డి రాకేష్ రెడ్డిని మాట్లాడుతూ తనమీద బాధ్యతలు మరింత పెరిగాయన్నారు. పార్టీ బలోపేతానికి సాయశక్తుల కష్టపడతానని, రాష్ట్రంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని తెలిపారు.

మా యువతకు ఉద్యోగాలివ్వండి

ఎమ్మెల్యే బియ్యపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విరివిగా జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పలువురు మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలను స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కోరారు. గురువారం ఆయన బెంగళూరు వేదికగా పలువురు మల్టీ నేషనల్ కంపెనీల అధినేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి శ్రీకాళహస్తి క్షేత్ర ప్రాసస్త్యాన్ని తెలిపే కలంకారి జ్ఞాపికలను, వస్త్రాలను బహూకరించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నట్లు తెలిపారు.

క్షయ వ్యాధి నిర్మూలనపై జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్ శంకర్ నరేన్

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: క్షయ వ్యాధి నిర్మూలనపై తగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ శంకర్ నరేన్, డాక్టర్ సునీత జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం పుత్తూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రధానమంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుత్తూరు హోమియోపతి వైద్యశాలలో పనిచేయు ఫార్మసిస్ట్ తారకనాథ్ టిబి యూనిట్ పరిధిలోని పదిమంది వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకుని వారికి టిబి వ్యాధి పూర్తయ్యేవరకు కావలసిన న్యూట్రిషన్ ఆహారాన్ని అందజేస్తానని వాగ్దానం చేశారు. వారికి డాక్టర్ శంకర్ నరేన్, డాక్టర్ సునీత గార్ల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్‌వైజర్లు తిరుమలయ్య, నవీన్, అనూష పాల్గొన్నారు.

టీయూసీసీ జాతీయ కార్యదర్శిగా తాలేటి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ట్రేడ్ యూనియన్ కో-ఆర్డినేషన్ సెంటర్ సెంట్రల్ కమిటీ జాతీయ కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీకాళహస్తి నియోజక వర్గానికి చెందిన తాలేటి రామచంద్రను ఎన్నుకున్నట్లు ఆ కమిటీ జాతీయ అధ్యక్షుడు ప్రకాష్ మీనన్ తెలిపారు. ఈ సందర్భంగా రామచంద్ర మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలే లక్ష్యంగా, కార్మికుల పక్షాన పోరాడేందుకు పాటు పడతానని తెలిపారు. తన నియామకానికి కృషిచేసిన అందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

చేపల చెరువుల వేలం పాట

ప్రజాశక్తి - ఓజిలి : మండల పరిధిలోని నాలుగు చేపల పెంపకం చెరువులకు గురువారం కొండవల్లిపాడు గ్రామ సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, సగుటూరు గ్రామ సర్పంచ్ పి.వసంతమ్మ, ఇన్‌చార్జ్ ఈఓపిఆర్డీ షేక్.సిరాజ్ ఆధ్వర్యంలో చేపల చెరువుల వేలం పాట నిర్వహించారు. కొండవల్లిపాడు పంచాయతీ పరిధిలోని కొండవల్లిపాడు చెరువును జమల్ల జనార్ధన్ రూ.లక్షకు, ఆచార్లపార్లపల్లి చెరువును బత్తిన చెంచు కృష్ణయ్య రూ.25 వేలకు, రుద్రాయ్యపాలెం చెరువును వలిపి.వెంకటరమణ రూ.లక్ష పదివేలతో వేలం పాటల్లో దక్కించుకున్నారు. సగుటూరు గ్రామ పంచాయతీలోని చేపల పెంపకం చెరువును వేలం పాట ద్వారా బండి.వంశి దక్కించు కున్నారు. పంచాయతీ కార్యదర్శులు పి.ధరణి, సుమ, కొండవల్లి పాడు, సగుటూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలంలోని రామ కృష్ణాపురం గ్రామ పంచాయతీలో దోమల నియంత్రణకు గ్రామ సర్పంచ్ విరిత దేవేంద్ర రెడ్డి. వారి ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గురువారం సాయంత్రం పారిశుధ్య కార్మికుల సహకారంతో ఫాగింగ్ యంత్రం సాయంతో పంచాయతీలో ఫాగింగ్ చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామపంచాయతీ సచివాలయం కార్యదర్శి, నరేష్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పీసీసీ కార్యదర్శిగా కలికిరి నారాయణ స్వామి

ప్రజాశక్తి-పాకాల: పీసీసీ కార్యదర్శిగా కలికిరి నారాయణ స్వామి గురువారం నియమితులయ్యారు. ఈయన గతంలో కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు పొంది పార్టీకి సమర్ధవంతంగా సేవలందించడంతో పార్టీ అధిష్టానం గుర్తించి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించారు. ప్రస్తుతం పీసీసీ సభ్యుడిగా, కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ పార్టీకి సేవలందిస్తున్నారు.

తిరుపతి బాలోత్సవానికి చేయూత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి బాలోత్సవానికి తిరుపతి రోటరీ క్లబ్ వారు రూ.25 వేల నగదును ఇచ్చి చేయూత నిచ్చారు. గురువారం తిరపతి బాలోత్సవం కమిటీకి తిరుపతి-కరకంబాడీ మార్గంలోని గోవిందధామంలో నగదును అందించారు.

సౌత్‌జోన్ పోటీలకు ఎస్వీయూ బ్యాడ్మింటన్ జట్టు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు పురుషుల బ్యాడ్మింటన్ జట్టును ఎంపిక చేయడం జరిగిందని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎం. శివ శంకర్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్సిటీ పరిశోధన డీన్ ఆచార్య ఎస్. విజయ భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు సౌత్ జోన్ పోటీలలో చక్కగా రాణించి కళాశాలకు, వర్సిటీకి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఫిజికల్ డైరెక్టర్ శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పి. చైతన్య, వి. జయరాం లిఖిత్, ఎంఎస్. చారుకేష్, ఎంబి. సేతు మాధవ్, డి. విజయ్ కుమార్, జి. వాసుదేవరావు, ఎం. మోహన్ బాబు లను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలి

గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ పిలుపు



ప్రజాశక్తి-కోట: వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం కోట పట్టణంలోని రోడ్లను పరిశీలించారు. మొదటగా కోట ఆర్ అండ్ బి శాఖ కార్యాలయానికి ఆర్డీవో చేరుకొని ఆర్ అండ్ బి డీఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లను కోట రోడ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ కోట పట్టణంలో ఆర్‌అండ్ బి రోడ్లు ఆక్రమణ చేసి డ్రైనేజీ, కాలువలు పూడ్చి వేయడంతో వర్షపు నీరు లోతట్టు రోడ్లపై నిలవడంతో వాహనాల రాకపోకలకు రోడ్లు ధ్వంసమై పుత్త న్యాయని తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి కోట వ్యాపారస్తులతో మాట్లాడి ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించి అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం కోట పట్టణంలో ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణదారులకు నోటీసులివ్వాలని కోట గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులకు ఆర్డీవో ఆదేశాలు జారీచేశారు. తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవానీ, ఆర్‌అండ్ బిడిఈ అరుణకుమారి, వర్క్ ఇన్‌స్పెక్టర్ పద్రి బాలకృష్ణ, కోట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్వేయర్ గోపి, విఆర్ఓ రమణయ్య, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ రెడ్డి, సబ్ కలెక్టర్ సిసి అఖిల్, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సాదాబైనామాలపై అనుమానాలు వద్దు

వాకాడు: సాదాబైనామాలపై ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టు కోవలసిన అవసరం లేదని గూడూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తీరప్రాంత గ్రామమైన దుగ్గరాజపట్నం పంచాయతీలో సాదాబైనామాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల అధికారులు ఏర్పాటుచేసిన గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరి విషయంలోనైనా పొరపాట్లు జరిగితే వెంటనే సరి చేస్తారని దానికి ఎవరు భయపడనవసరం లేదని తెలియజేశారు. ఇన్‌ఛార్జి తహశీల్దారు సారంగపాణి, ఎంపీడీవో గోపీనాథ్, పంచాయతీ సర్పంచ్ పాల్గొన్నారు.

తొట్టంబేడు అంగన్వాడీ ప్రాజెక్టును కొనసాగించాలి : సిఐటియు



ప్రజాశక్తి - కేవిబిపురం, తొట్టంబేడు : అంగన్‌వాడీ ప్రాజెక్టును తొట్టంబేడులోనే కొనసాగించాలని సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అధికారులు విచ్ఛిణ్ణకరహితంగా తొట్టంబేడు ఐసిడిఎస్ ప్రాజెక్టును చీల్చి బుచ్చినాయుడు కండ్రిగ మండలాన్ని సూళ్లూరుపేట ప్రాజెక్టులో, తొట్టంబేడు, కేవిబిపురం మండలాన్ని పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులో విలీనం చేశారని ఆందోళన వెలుబుచ్చారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తొట్టంబేడులో నూతనంగా నిర్మించిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలోనే బుచ్చినాయుడు కండ్రిగ, తొట్టంబేడు, కేవీబిపురం మండలాలకు కూడిన ఐసిడిఎస్ ప్రాజెక్టును కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్మికుల కన్నీళ్లు తుడవలేని వేతనాలిస్తున్నారు: చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ధార్మిక సంస్థ అయిన టిటిడిలో కాని, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వారి కన్నీళ్లు తుడవలేని వేతనాలు ఇస్తున్నారని జనసేన వారికి జీత భత్యాలను పెంచి వారి భవిష్యత్తుకు బాటలు వేసేలా నిర్ణయాలు తీసుకోవాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు భూ సంస్కరణల పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని, ఇదే ప్రయత్నం కొనసాగితే ఉద్యమ బాట పడుతామని హెచ్చరించారు. దళితుల సంక్షేమానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ఏమి చేసిందో బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ హాయంలో చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలతో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని తలపెట్టామని చింతామోహన్ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -పిచ్చాటూరు : మండల కేంద్రమైన పిచ్చాటూరులో సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులకు సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి పంపిణీ చేశారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ విత్తనాలు కావలసిన రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాన్ని సంప్రదించి కాయలు తీసుకోవచ్చుని తెలిపారు. వ్యవసాయ అధికారి సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ సెల్వ పెరుమాళ్, నాయకులు గోవిందన్, రైతులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలు, చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-బి.ఎన్.కండ్రిగ : శ్రీకాళహస్తి, తడ రోడ్డు మార్గంలో మలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పెద్ద పెద్ద చెట్లు, గుబురు పొదలను స్థానిక ఎస్ఐ మంజునాథ రెడ్డి తమ సిబ్బందితో కలిసి గురువారం జెసిబిల ద్వారా గుబురు పొదలను పెద్దపెద్ద చెట్లను తొలగించారు. కానిస్టేబుల్ అనిల్, మునస్వామి రెడ్డి పాల్గొన్నారు.

నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి నియామకంపై సంబరాలు

ప్రజాశక్తి-కోట: దివంగత మహనేత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తనయుడు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, ఎన్‌బికేఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. దీంతో గురువారం కోట మండలంలోని విద్యానగర్, కోట క్రాస్ రోడ్డు వద్ద వైసీపీ నాయకులు దేవారెడ్డి నాగూర్ రెడ్డి, వేమారెడ్డి షనీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాణా సంచా పేల్చి, స్వీట్లను పంచి పెట్టారు.

వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి -తొట్టంబేడు: తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్‌గా నియమించబడిన సిరాజ్ బాషాను గురువారం తొట్టంబేడు మండల మైనార్టీ నేతలు సన్మానించారు. సిరాజ్ బాషా భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని కోరుకున్నారు. తొట్టంబేడు మండల మైనార్టీ యూత్ లీడర్ షేక్ షబ్బీర్ బాషా, షేక్ అబ్బు, ఫజల్ భాయ్, 16వ వార్డు వైసీపీ ఇంచార్జ్ షమీర్, ఛోటా, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారి మృతికి ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి

ప్రజాశక్తి-రేణిగుంట : మండలంలోని కరకంబాడి గ్రామ సచివాలయం పరిధిలోని తారకరామా నగర్‌లో కాపురం ఉంటున్న పి.కవిత కుమార్తె పి.ఐశ్వర్య (11) సంవత్సరాల బాలిక గురువారం కరెంటు షాక్‌తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి తారకరామా నగర్‌కు విచ్చేసి మృతి చెందిన ఐశ్వర్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాయలు అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు అయ్యే పూర్తి ఖర్చును భరించారు. కరకంబాడి ఇన్‌చార్జ్ మన్యం శ్రీనివాసులు రెడ్డి, నాయకులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ విధిగా పరిశుభ్రత పాటించాలి

జలజీవన్ మిషన్

ప్రజాశక్తి -నాయుడుపేట: ప్రతి ఒక్కరు విధిగా చేతులు తరచూ శుభ్రంగా కడుక్కోవడం వలన ఆరోగ్యంగా ఉంటామని ప్రధానోపాధ్యాయులు స్నేహలత అన్నారు. గురువారం మండలంలోని కల్లిపేడు గ్రామ పంచాయతీలోని అయ్యప్పరెడ్డి పాళెం ప్రాథమిక పాఠశాలలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో రైజష్ టీమ్ అవగాహన సదస్సు ఏర్పాటు చేసింది. అయ్యప్ప రెడ్డి పాలెంలోని ఎంపీయూపీ స్కూల్లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మంచి ఆహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలన్నారు.రైజస్ ఐఎస్ఎలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అంగన్వాడి స్టాఫ్, స్థానికులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో..

టీడీపీ గళం బలంగా వినిపించాలి

నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఐటీడీపీ నగరి నియోజకవర్గ కమిటీని గురువారం నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ ప్రకటించారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ.. ఐటీడీపీ నగరి నియోజకవర్గ కమిటీలో స్థానం పొందిన ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాల్లో తెలుగుదేశం పార్టీ గళం బలంగా వినిపించాలని కోరారు. సామాజిక మాధ్యమాలలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యాదాఘాతంతో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి -దొరవారిసత్రం : మండల పరిధిలోని పూలతోట హరిజనవాడలో గురువారం విద్యుదాఘాతంతో కాలనీ ఇల్లు దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి..పూలతోట హరిజనవాడకు చెందిన తూపిలి చెంగల్ రాయుడు కాలనీ ఇల్లు విద్యుదాఘాతంతో దగ్ధమైంది. ఇంటి లోపల భాగంలో ఉన్న బట్టలు, సర్టిఫికెట్లు, ఫ్రిజ్, బీరువా, నగదు రూ.10 వేలు, రెండు సవర్ల బంగారు పూర్తిస్థాయిలో కాలిపోయాయి. సుమారు రూ.50వేలు పైబడి ఆస్తి నష్టం జరిగినట్లు చంగల్ రాయుడు తెలిపారు. ఇతను అప్పాచి కంపెనీకి వెళ్ళగా భార్య ఇంటి వద్దనే బయట ఉండడంతో ఒక్కసారిగా ఇంట్లో కరెంటు సౌండ్ రావడంతో మంటలు రేగి పొగ కమ్ముకుంది. ఈ విషయాన్ని గమనించిన తన భార్య గ్రామస్తులను పిలవడంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే కొన్ని వస్తువులు పూర్తిస్థాయిలో కాలి బూడిదయ్యాయు. సూళ్లూరుపేట ఫైర్ ఆఫీస్‌కి ఫోన్ చేయగా అప్పటికే ఫైర్ ఇంజన్ రాగా అప్పటికే మంటలు ఆరిపోయాయి. కాలిన వస్తువులతో చంగల్ రాయుడు, భార్య కన్నీరు మున్నీరయ్యారు.